నేటి నుంచి 'ధ్యాన మందిరం' వార్షికోత్సవాలు

విశాలాంధ్ర-గుంటూరు : స్థానిక కొత్తపేట శ్రీ గణేశ్వ రరావు వీధిలో కొలువున్న 'శ్రీ షిరిడి సాయిబాబా ధ్యాన మందిరం' దశమ వార్షికోత్సవాలు ఈ నెల 15, 16, 17 తేదీల్లో మూడు రోజులపాటు భక్తుల భక్తి ప్రపత్తుల నడుమ ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వేపూరి లక్ష్మీనరసిం హారావు ఒక ప్రకటనలో తెలిపారు. 15వ తేదీ బుధవారం ఉదయం 8 గంటలకు శ్రీ సాయి దుర్గ సంకీర్తన భజన మండలి విజయవాడ ఈశ్వర్ పంతులు గారిచే హనుమాన్ చాలీసా పారాయణం, 16వ తేదీ గురువారం ఉదయం 8:30 గంటలకు బాబా వారి సంగీత విభావరి స్వరరాగ సుధ కేవీ సాయిబాబా శర్మ గారిచే జరుపబడుతుందని, సాయంత్రం 6:30 గంటల నుంచి లలిత సహస్రనామ పారాయణం భక్తులచే జరుపబడుతుందని చెప్పారు. 17వ తేదీ ఉదయం 5.40 గంటల నుంచి బాబా వారికి కాకడ హారతి, 6.30 గంటలకు భక్తుల సహస్తాలతో పంచామృతాభిషేకాలు జరుపుతారన్నారు. అనంతరం 9 గంటలకు సాయి సత్యవ్రతాలు ముందుగా పేర్లు నమోదు చేసుకున్న దంపతులతో జరుగుతాయన్నారు. మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు అన్నప్రసాద వితరణ జరుగుతుందని యావన్మంది భక్తులు ఆయా కార్యక్రమాల్లో అసంఖ్యాకంగా పాల్గొని శ్రీ షిరిడి సాయిబాబా వారి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.

సాఫ్ట్ టెన్నిస్‌లో కేఎల్‌యూ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-తాడేపల్లి : కడప జిల్లా సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఈ నెల 11, 12 తేదీల్లో కడపలో ఏపీ సీనియర్ ఇంటర్ జిల్లా స్థాయి సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ నిర్వహించారు. ఈ క్రీడల్లో కేఎల్ విశ్వవిద్యాలయానికి చెందిన ఎస్.వేహిత్, పి.సూర్యఆకాష్, ప్రణయ్ రామ్‌లు పాల్గొన్నారని కేఎల్‌యూ క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.హరికిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేఎల్‌యూకు చెందిన ఎస్.వేహిత్ మొదటి స్థానాన్ని, ద్వితీయ స్థానం పి.సూర్య ఆకాష్, తృతీయ స్థానాన్ని ప్రణయ్ రామ్‌లు దక్కించుకున్నారని ఆయన తెలిపారు. వరుస విజయాలను సాధించిన విద్యార్థులను విశ్వవిద్యాలయం వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారథివర్మ, ప్రో వీసీ డాక్టర్ ఎన్.వెంటకరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్, విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ చప్పిడి హనుమంతరావు, డీన్ సలహాదారు డాక్టర్ హబీబుల్లాఖాన్‌లు అభినందించారు.

సీసీ కెమెరాల పర్యవేక్షణలో పెదకోనేరు పునఃనిర్మాణ పనులు చేయాలి

విశాలాంధ్ర-మంగళగిరి : పెదకోనేరు పున:నిర్మాణ పనులు ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్, సీసీ కెమెరాల పర్యవేక్షణలో పారదర్శకంగా చేయాలని మంగళగిరి నియోజకవర్గ టీడీపీ వ్యవహారాల సమన్వ యకర్త నందం అబద్ధయ్య కోరారు. ఈ మేరకు గుంటూరు జిల్లా కలెక్టర్, ఏపీ ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ కమిషనర్, ఏపీ ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ కమిషనర్‌కు మంగళవారం ఆయన లేఖ రాశారు. మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ల రామకృష్ణారెడ్డి అర్ధరాత్రి తమ అనుచరులతో కలిసి పెదకోనేరు పర్యవేక్షణ పేరిట చేస్తున్న పర్యటనలపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.

డాక్టర్ అమూల్యకు అభినందనల వెల్లువ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ పాకనాటి కృష్ణ శ్రవంత్ సతీమణి ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ అమూల్య మైసూర్ జేఎస్ఎస్ మెడికల్ కళాశాల నుంచి న్యూరాలజీ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భాన్ని పురస్కరించుకుని శ్రీకృష్ణదేవరాయ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆమెను పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు డాక్టర్ అమూల్య వైద్య రంగంలో భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. డాక్టర్ అమూల్యను సత్కరించిన వారిలో జనసేన నాయకురాలు పాకనాటి రమాదేవి, ఆళ్ల రాజేశ్వరరావు (యోగా గురూజీ) ఆళ్ల హరి (గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి) మిరియాల శ్రీనివాసరావు, మేకల రవీంద్రబాబు, తోట సాంబశివరావు, యిర్రి సాయి, దాసరి వాసు తదితరులు ఉన్నారు.

దామోదరం సంజీవయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్యను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ పిలుపునిచ్చారు. తొలితరం ముఖ్య మంత్రులలో నీతికి, నిజాయితీకి కట్టుబడి రాష్ట్ర ప్రజలకు తన వంతు సేవ చేసిన మహానుభావుడు సంజీవయ్య అని కొనియాడారు. మంగళ వారం స్థానిక రాష్ట్ర కార్యాలయంలో భీమ్ సేన సేవాదళ్ రాష్ట్ర అధ్య క్షులు నల్లపు నీలాంబరం అధ్యక్షతన దామోదరం సంజీవయ్య 102వ జయంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పలువురు దళిత నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాగళ్ళ ప్రకాష్ మాట్లాడుతూ దళిత, బహు జన, అణగారిన కులాలకు భూములు పంచిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. నివాళులర్పించిన వారిలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల నాయకుడు అంకం శ్యామ్, బీఎస్పీ నాయకులు వాసు, చిన్నం డేవిడ్. భీమ్ భారత్ రాష్ట్ర నాయ కులు దొడ్డ రాజేంద్రప్రసాద్, జిల్లా నాయ కులు యరగుట్ల సుజాతరావు, మహిళా నాయకులు రావినూతల కమల కుమారి, షేక్.బాజీ, బద్దముడి స్టాలిన్ తదితరులు ఉన్నారు.

పుల్వామా అమర జవాన్లకు నివాళి



విశాలాంధ్ర-తెనాలి : తెనాలి 34వ వార్డులో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పుల్వామాలో తీవ్రవాదుల దాడిలో అమరులైన జవాన్లకు నివాళులు అర్పిస్తూ, భారతదేశ సమగ్రతను దేశరక్షణ కోసం ప్రాణాలను ఫణంగా పెట్టి వీరమరణం పొందిన జవానులను స్మరించుకోవడం ఈ దేశ పౌరులుగా మన బాధ్యత అని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ అన్నారు. ఎందుకంటే మన దేశప్రజలు ఇంత స్వేచ్ఛగా ఉంటున్నామంటే బోర్డరులో సైనికులు ప్రాణాలు ఫణంగా పెట్టి విధులు నిర్వహించబట్టేనని, జవాన్ల కుటుంబాలకు భారతజాతి మొత్తం అంగడా వుంటుందని తెలుపడం కోసమే ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. పుల్వామాలో తీవ్రవాదుల దాడిలో అమరులైన వీరజవాన్లకు ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్, షేక్ మీరావలి, డా॥రియాజ్‌ఖాన్, రాష్ట్ర ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ మన్నవ ప్రభాకర్, వై.ఎస్.ఆర్.సి.పి. పట్టణ ప్రధాన కార్యదర్శి అక్కిదాసు కిరణ్‌కుమార్, వార్డు కౌన్సిలర్లు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీ శివలింగేశ్వరస్వామి భక్తబృంద సేవాసమితి అధ్యక్షులు కుర్రా శ్రీను స్థానిక రైల్వేస్టేషన్ వద్ద వృద్ధులకు, వికలాంగులకు, నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గుమ్మడి వెంకట నారాయణ, షేక్ కలేషా, కాళిదాసు వెంకటేశ్వరారవు, ఆకుల సురేంద్ర, అన్నం గణపతి తదితరులు పాల్గొన్నారు.

వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించండి:ఎంపీ

విశాలాంధ్ర-గుంటూరు : పల్నాడు వాసుల ఏడు దశాబ్దాల కల, అతిపెద్ద నీటి ప్రాజెక్టు వరికపూడిసెల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణానికి సహకరించాలని, నిర్మాణానికి కావాల్సిన అనుమతులు జారీ చేయాలని కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖలోని అటవీశాఖ ఏడీజీ(అడిషనల్ డైరెక్టర్ జనరల్) బివాష్ రంజన్‌ను నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అభ్యర్థించారు. మంగళవారం ఢిల్లీలో బివాష్ రంజన్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి.. క్లియరెన్స్‌లు పొందడానికి అవసరమైన డీపీఆర్ సహా, అన్ని ప్రక్రియలను పూర్తి చేసి.. నివేదికలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సమర్పించినట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టులో ముఖ్యభాగాలైన.. పంప్ హౌస్, ప్రెజర్ మెయిన్, బ్రేక్ ప్రెజర్ ట్యాంక్, ఇతర నిర్మాణాలు చేపట్టడానికి కావాల్సిన భూమి.. అటవీ ప్రాంతంలో ఉందని, ఇది రాజీవ్ గాంధీ వన్యప్రాణుల అభయారణ్యం, నాగార్జునసాగర్ శ్రీశైలం పులుల అభయారణ్యంలోని ప్రధాన ప్రాంతమని వెల్లడించారు. 19.13 హెక్టార్ల భూమి మళ్లింపును వేగవంతం చేయాలని విన్నవించారు. పల్నాడు జిల్లాలోని వెల్దుర్తి మండలం గంగులకుంట గ్రామం సమీపంలో నాగార్జునసాగర్ జలాశయం వరికపూడిసెల ముందరి తీరం మీద ఈ ప్రాజెక్టు నిర్మించాల్సి ఉందని, ఈ ప్రాజెక్టు పూర్తైతే భారీ ఎత్తున సాగు, తాగు నీటి సమస్య తీరుతుందని విజ్ఞప్తి చేసారు.

తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం పేరును పునరుద్ధరించండి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గత 43యేళ్లుగా సాహితీవేత్తలకు, కళా ప్రియులకు సాహితీ, సాంస్కృతిక సేవలు అందించిన తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం పేరును మార్చి కళాక్షేత్రంగా పెట్టడం పట్ల జనచైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని, తక్షణమే తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం పేరును పునరుద్ధించాలని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. చారిత్రక కట్టడాల పేర్లను ఎలాంటి పరిస్థితుల్లోనూ మార్చరాదని, బతికి ఉన్న వారి పేర్లను వారు ఏ స్థాయిలో ఉన్నప్పటికీ ఎలాంటి పథకాలకు గానీ, నిర్మాణాలకు గానీ పెట్టరాదని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్టు తెలిపారు. పాత పేర్లను మార్చుకుంటూపోతే భవిష్యత్తులో దాతలు ఎవరూ ముందుకు రారని, భవిష్యత్ తరాల కోసం ఎన్నో త్యాగాలతో తమ ఆస్తులు, సంపదలను దానం చేసిన వారిని మానవజాతి మరువరాదన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ తుమ్మలపల్లి హరి నారాయణ 1944లో రూ.40వేలు విజయవాడ మున్సిపాలిటీకి దానం చేశారని, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వెంటనే స్పందించి క్షేత్రయ్య పేరును తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంగా పునరుద్ధించాలని డిమాండ్ చేశారు. ఈ మార్పుపై విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి దుర్మార్గపు చర్యలు జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఆర్పీఐ కార్యాలయం తగులబెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గుంటూరులోని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా కార్యాలయాన్ని తగులబెట్టిన కేసును సుమోటాగా స్వీకరించిన జాతీయ కమిషన్ చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించినట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు బోరుగడ్డ అనిల్ కుమార్ తెలిపారు. స్థానిక రాజేంద్రనగర్‌లోని కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నగరానికి చెందిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు అరుణ్ కుమార్‌పై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యాలయం దహనం చేసిన సంఘటనలో సంబంధం ఉన్న వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ కమిషన్‌ను ఆశ్రయించగా జాతీయ ఎస్సీ కమిషన్ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించినట్లు అనిల్ కుమార్ తెలియజేశారు. త్వరలోనే కేంద్ర మంత్రి రాందాసు అధావలే తమ కార్యాలయాన్ని సందర్శించనున్నట్లు చెప్పారు. ఈ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, ఎమ్మెల్సీ నారా లోకేష్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, అతని తమ్ముడుపై ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. అరుణ్ కుమార్ గతంలో తన దగ్గర పనిచేసి తననే అనే మోసం చేసేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. త్వరలోనే ఆర్‌పిఐ పార్టీకి రాజీనామా చేసి వైసీపీ పెద్దల సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు అనిల్ కుమార్ ప్రకటించారు.

ఇస్రో ప్రయోగం విజయవంతం హర్షణీయం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)నిర్వహించిన ప్రయోగం విజయవంతం కావటంతో స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికిల్ విషయంలో అది రెండు దశాబ్దాలుగా కంటున్న కలలు సార్ధకమయ్యాయని, గొప్ప విజయం సాధించిన శాస్త్రవేత్తలకు అవగాహన సంస్థ అభినందనలు తెలియజేస్తున్నట్టు అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ఏడాది అగస్టులో ఎస్ఎస్ఎల్వి-డి1 ప్రయోగం విఫలమైన తరువాత రెండవ ప్రయత్నంలో ఇస్రో విజయవంతమైనందుకు ప్రపంచం మొత్తం అభినందిస్తుందన్నారు. రాబోయే దశాబ్ద కాలంలో చిన్న ఉపగ్రహాల మార్కెట్ బాగా పెరుగుతుందన్న అంచనాల నేపధ్యంలో ఈ ప్రయోగంతో ఇస్రో ఆ మార్కెట్‌లోకి సగర్వంగా ప్రవేశించగలిగిందన్నారు. అంతరిక్ష రంగంలో దూసుకుపోయేందుకు 100 స్టార్టప్‌లు ఉరకలేస్తున్న తరుణంలో పరిజ్ఞానంతో పాటు ఇస్రో సమస్య వ్యవస్థలు ప్రైవేట్ రంగంతో కలిసి నడిస్తే దేశానికి మంచి పేరు వస్తుందన్నారు.

'హీరో జూమ్ బైక్' ప్రారంభించిన ఎస్పీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అడిషనల్ ఎస్పీ (క్రైమ్) ఎ.శ్రీనివాసరావు గుంటూరులోని లక్ష్మీపురం అసోసియేషన్ హీరో షోరూం నందు 'హీరో జూమ్ బైక్' మంగళవారం సాయంత్రం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ మన నిత్యావసరంలో భాగంగా బైక్‌ను వినియోగించుకోవాలన్నారు. బైక్ వినియోగంతో పాటు ట్రాఫిక్ రూల్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. చిన్న రోడ్లు...ఇరుకు రోడ్లలో కూడా బైక్‌లు అనుకూలంగా తిరిగే వెసులుబాటు ఉంటుందన్నారు. పెరిగిన ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకొని వాటికి అనుకూలంగా హీరో జూమ్ బైక్‌ను తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ట్రాఫిక్ అవగాహనతో పాటు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా వాడి తమ అమూల్యమైన ప్రాణాలను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ అంజి, ఇన్‌ఛార్జ్ చంద్రశేఖరరావు, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాల్వ సమస్య పరిష్కరిస్తా: ముస్తఫా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తూర్పు నియోజకవర్గం పరిధిలోని నెహ్రూనగర్‌కు, తెనాలి రైల్వే ట్రాక్‌కు మధ్యలో ఉన్న ప్రధాన మురుగ కాల్వ సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా తెలిపారు. మంగళవారం 56వ డివిజన్ నెహ్రూనగర్‌లో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం జరిగింది. స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నెహ్రూనగర్ ప్రాంతంలో ఎక్కువ భాగం మురుగు నీరు పారుదలతో మురుగు కాల్వ పూడికతో నిండి ఉంటుందని, కొన్ని ప్రదేశాల్లో ప్రహరీలు నిర్మించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా రక్షణ కల్పించాలని, డ్రైయిన్‌ను అభివృద్ధి చేయాలని ముస్తఫాను కోరారు. స్పందించిన ఆయన ఆ కాల్వను పరిశీలించి రక్షణ నిమిత్తం గోడ నిర్మిస్తామని, పూడికతీత చర్యలకు త్వరితగతిన యంత్రాలను ఏర్పాటు చేసి పనులు చేయిస్తామన్నారు. 56వ డివిజన్ కార్పొరేటర్ అయిశెట్టి కనకదుర్గ శ్రీనివాస్, ఏఎంసీ మాజీ వైఎస్ చైర్మన్ శృంగారపు శ్రీనివాసరావు, కార్పొరేటర్లు పాపతోటి అంబేడ్కర్, దూపాటి వంశీబాబు, యాట్ల రవి, అంజుమన్ కమిటీ కార్యదర్శి అబ్దుల్ సలాం, వైసీపీ నాయకులు హుస్సేన్, నాగరాజు, విజయ, శ్రీకాంత్, సుభాష్‌చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిల్ హాలుకు అంబేద్కర్ పేరు పెట్టండి

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు నగరపాలక సంస్థలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న సాధారణ సమావేశ మందిరం(కౌన్సిల్ హాలు)కు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు నామకరణం చేయాలని ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్-టౌన్‌ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈదులమూడి మధుబాబు కోరారు. ఈ మేరకు యూనియన్ ఆధ్వర్యంలో మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడును మంగళవారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నూతనంగా నిర్మించిన సచివాలయంకు అంబేద్కర్ పేరు పెట్టి దేశానికే స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. ఈ అంశాన్ని రానున్న కౌన్సిల్ సమావేశంలో చర్చకు తెచ్చి ఆమోదింపచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగరపాలక సంస్థ కమిటీ ఉపాధ్యక్షుడు గుంటుపల్లి ప్రేమ్ చంద్, కోశాధికారి నాగిపోగు సుమన్, సంయుక్త కార్యదర్శి వేపూరి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత

విశాలాంధ్ర-తాడికొండ : రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తర్ సురేష్ కుమార్ అన్నారు. రాజధాని కేంద్రమైన తుళ్లూరులోని ఓ కళ్యాణ మండపంలో మంగళ వారం మండల స్థాయి కన్వీనర్లు గృహ సారథులు వలంటీర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలకతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పదవుల పంపకంలో సైతం మహిళలకు సముచిత స్థానం లభించిందన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బండి ప్రసాద్ పాల్గొన్నారు.

నిందితునిపై కేసు నమోదు

విశాలాంధ్ర-తాడికొండ : పొలంలో పత్తి తీసుకుంటున్న వివాహితపై అత్యాచారానికి ప్రయత్నించిన వ్యక్తిపై కేసు నమోదు చేసిన సంఘటన తాడికొండ ఎస్సై నాగార్జున తెలిపిన వివరాల ప్రకారం బేజాత్‌పురం గ్రామానికి చెందిన ఓ వివాహిత తన పంట పొలంలో పత్తి తీసుకుంటుంది. పొన్నెకల్లు గ్రామానికి చెందిన పి.హనుమారెడ్డి అనే వ్యక్తి మద్యం మత్తులో వివాహిత పట్ల అసభ్యంగా ప్రవర్తించి అత్యాచారయత్నానికి ప్రయత్నించాడు. వివాహిత కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి హనుమారెడ్డిని చితకబాది పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు బాధితురాలు స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు నిందితుడైన హనుమారెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మంగళవారం తెలిపారు.

సచివాలయాల ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర-తెనాలి : స్థానిక 17,18,19 వార్డులలోని సచివాలయాలను తెనాలి మున్సిపల్ కమిషనర్ జశ్వంతరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సచివాలయ సెక్రటరీలు పనితీరును, రిజిష్టర్లను పరిశీలించారు. ప్రభుత్వం అందించు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కలిగించేందుకు ఫ్లెక్సీ బ్యానర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. జాబ్ చార్టు ప్రకారం విధులను నిర్వర్తించవలసిందిగా ఆదేశించారు. సచివాలయానికి వచ్చే ప్రజలతో మర్యాదగా, స్నేహపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి సమస్యల పరిష్కారానికై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మేనేజరు, సచివాలయ సూపర్‌వైజర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-పొన్నూరు : ఈ నెల 16వ తేదీన పొన్నూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఉదయం 11 గంటలకు జరుగుతుందని ఎంపీడీవో భవనం మారుతి శేషమాంబ తెలిపారు. గతంలో రెండు విడతలుగా వాయిదా పడిన సమావేశం 16వ తేదీన జరుగునని పేర్కొన్నారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులతో పాటు గ్రామ సచివాలయ సిబ్బంది, జడ్పీటీసీ, సర్పంచులు అందరూ పాల్గొనాలని కోరారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

మహాధర్నా జయప్రదం చేయండి: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు : జగనన్న ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని, టిడ్కో గృహాలను లబ్దిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదిన విజయవాడలో తలపెట్టిన మహాధర్నాలో నగరంలోని లబ్దిదారులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరిగిన ధరల నేపథ్యంలో జగనన్న ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు ఏమాత్రం సరిపోవన్నారు. దీంతో లబ్దిదారులు ఇంటి నిర్మాణాలు పూర్తి చేయలేకపోవడంతో అరకొర నిర్మాణాలు మాత్రమే జరిగాయని అన్నారు. తక్షణమే రూ.5 లక్షలు మంజూరు చేసి ప్రభుత్వం సహకరించాలని కోరారు. సిమెంట్, ఇనుము, ఇసుక ఉచితంగా అందజేయాలని అన్నారు. టిడ్కో లబ్దిదారులకు గృహాలను స్వాధీనపరచకపోవడంతో తెచ్చిన అప్పుకు వడ్డీలు కట్టలేక ఉంటున్న ఇంటికి అద్దెలు చెల్లించలేక తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విజయవాడలో తలపెట్టిన మహాధర్నాలో లబ్దిదారులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర నాయకులు రావుల అంజిబాబు, మంగా శ్రీనివాసరావు, శశి, చల్లా మరియదాసు, నూతలపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాలికను హత్య చేసిన ముద్దాయిని శిక్షించాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : పట్టణంలోని ఎన్టీఆర్ కట్ట ప్రాంతంలో ఆదివారం మైనర్ బాలిక ఎస్తేరు రాణిని అతి కిరాతకంగా హత్య చేసిన ముద్దాయి నాగపోగు దయానంద రాజు, అలియాస్ కుక్కల రాజును కఠినంగా శిక్షించాలని సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య, సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. తాడేపల్లి ప్రాంతంలో రోజురోజుకీ మందుబాబుల ఆగడాలు మితిమీరుతున్నాయని, మైనరు బాలిక, అందులో అంధురాలు హత్యకు గురికావడం దురదృష్టకరమన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి నివాసం ఉండే ప్రాంతంలో ఇలాంటి ఘటనలు జరగటం వలన, మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారని, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా, తాడేపల్లి పరిసర ప్రాంతాల్లో గంజాయి, మద్యం అమ్మకా లను నియంత్రించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా బాలికల పైన, మహిళలపైన జరిగే అఘాయిత్యాలను, దాడులను అరికట్టేందుకు పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

సీపీఐ నాయకురాలు భయ్యా సుజాత మృతి

విశాలాంధ్ర-మంగళగిరి : నగరపాలక సంస్థ పరిధిలోని చిన్నకాకానిలో సీనియర్ సీపీఐ మహిళ సంఘం నాయకురాలు భయ్యా సుజాత(75) సోమవారం అర్ధరాత్రి అనారోగ్యంతో కన్నుమూశారు. ఆమె మృతదేహానికి మంగళగిరి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి చిన్ని తిరపతయ్య పూలదండలు వేసి నివాళులర్పించారు. మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, చిన్నకాకాని మాజీ సర్పంచ్ బొర్రా మల్లికార్జునరావు, మాజీ సర్పంచ్ కుక్కమల్ల నాగేశ్వరరావు, గ్రామ శాఖ పార్టీ కార్యదర్శి, మాజీ ఉపసర్పంచ్ కటారి జేసుదాస్, చిన్నకాకాని పార్టీ గ్రామ సీనియర్ నాయకులు జుఱ్ఱు శంకరరావు, కటారి జోజీ, జగ్గరాపు గోపాలరావు, ముద్రబోయినా శ్రీను, పొన్నెకంటి రాధాకృష్ణ తదితరులు నివాళులర్పించి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

పురస్కార గ్రహీత సోమశేఖర్‌కు సన్మానం

విశాలాంధ్ర-పెదనందిపాడు : ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ ఏపీఎంగా పెదనందిపాడు గ్రామానికి చెందిన తానికొండ సోమశేఖర్‌కి కాకుమాను మండల ఉత్తమ ఏపీఎంగా కలెక్టర్ ఎం.వేణుగోపాల రెడ్డి చేతుల మీదుగా అవార్డులు అందుకున్న సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా ఏపీఎంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉత్తమ సేవలందించి గత మూడేళ్లుగా కాకుమాను మండల ఏపీఎంగా ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఉత్తమ ఏపీఎంగా గుర్తించి గౌరవించడం అభినందనీయమన్నారు. హెచ్ఎం శీలం అంకారావు మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి ఏపీఎంగా ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. తొలుత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. మేడిద సుధాకర్, కట్టా రవికుమార్, బొనిగల రత్నకుమార్, తమలపాకుల సుబ్బారావు, పి.రాజమోహన్, మంద్ర మాణిక్యరావు, కట్టా రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

చర్చికి బియ్యం అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : చిర్రావూరులోని లూథరన్ చర్చి 3వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం తాడేపల్లి మండల టీడీపీ అధ్యక్షులు అమరా సుబ్బారావు 2 క్వింటాళ్ళ బియ్యాన్ని చర్చ్ సంఘ పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు

సచివాలయ ఉద్యోగులకు బదిలీల అవకాశం కల్పించండి

విశాలాంధ్ర-గుంటూరు : గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు వెంటనే బదిలీలకు అవకాశం కల్పించాలని గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కోరారు. అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కాకర్ల వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల అంకమ్మరావు, అదనపు ప్రధాన కార్యదర్శి బీఆర్ఆర్ కిషోర్‌లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డిని మంగళవారం కలిశారు. ఈ నెల 16వ తేదీన వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల శాఖ సంబంధిత మీటింగ్ జరగనున్న నేపథ్యంలో గ్రామ, వార్డు సచివాలయ అన్ని రకాల ఉద్యోగుల సమస్యలకు సంబంధించిన వినతిపత్రాన్ని ప్రధాన కార్యదర్శికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారంలో తాము సేకరించిన ట్రాన్స్‌ఫర్స్ గూగుల్ ఫారం డేటాను కూడా సబ్మిట్ చేయడం జరిగిందన్నారు. సాధారణ ట్రాన్స్‌ఫర్స్‌కి వీలుకాని పక్షంలో డిస్ట్రిక్ ట్రాన్స్‌ఫర్స్‌నైనా వీలైనంత తొందరగా జరిపించాలని కోరారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులందరికీ సర్వీస్ రూల్స్ ఫ్రేమ్ చేసి ప్రమోషన్ ఛానల్ స్పష్టంగా ఏర్పాటు చేయాలని, అదేవిధంగా అన్ని రకాల లీవ్స్‌ను డేట్ ఆఫ్ జాయినింగ్ నుంచి హెచ్ఆర్ఎంఎస్ లాగిన్‌లో జత చేయాలన్నారు. సానుకూలంగా స్పందించిన ప్రధాన కార్యదర్శి ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

ఘనంగా తులసి ధర్మచరణ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు : వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, సన్నిహితులు మంగళవారం వైభవంగా జరిపారు. బ్రాడీపేటలోని షిరిడీ సాయి సేవా సమితిలోని చిన్నారుల సమక్షంలో అల్లు సేవా సమితి ఆధ్వర్యంలో సభ్యులు కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజేటి రామకృష్ణ మాట్లాడుతూ కష్టం, స్వయం కృషికి మారుపేరు ధర్మచరణ్ అన్నారు. అవసరమని వచ్చిన సామాన్య ప్రజలకు సాయమందిస్తూ, వారి ఇంటి పెద్ద కొడుకులా అండగా ఉంటున్నారని కొనియాడారు. భవిష్యత్‌లో ప్రత్యక్ష రాజకీయాల్లో తనదైన శైలిలో ప్రజా సమస్యలపై పోరాడి ప్రజలకు మరింత చేరువ కావాలని అన్నారు. తులసి ధర్మచరణ్ సన్నిహితులు అన్నదాసు వెంకట సుబ్బారావు, డొంకేన మురళి ఆధ్వర్యంలో రెడ్డిపాలెంలోని మానవతా సేవా సమితి వయోవృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మురళీ కృష్ణ మాట్లాడుతూ ప్రతి ఏడాది ధర్మచరణ్ ఆర్థికంగా, పిల్లలకు, వృద్ధులకు అవసరాలకు తగ్గట్టు సాయం చేస్తున్నారని అన్నారు.

అభిమానం వెలకట్టలేనిది: ధర్మచరణ్

తనపై చూపుతున్న ప్రేమానురాగాలకు ఎప్పటికి రుణ పడి ఉంటానని ధర్మచరణ్ తెలిపారు. తాను తలపెట్టే సామాజిక, సాంఘిక, రాజకీయ పనులలో తనకు సాయమందిస్తున్న వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిఒక్కరూ తమ శక్తి కొలది పేద విద్యార్థులకు, వృద్ధులకు, పేదలకు సహాయపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బండి దుర్గ, బండారు రవీంద్ర, అల్లు సేవా సమితి సభ్యులు మార్కెట్ శివ, శ్రీను, సాయి, తోట రంగారావు, డాక్టర్ కంతా జగదీష్, కన్నెగంటి బాలు, నీలం శివరామకృష్ణ, చందు, గణేష్, కన్నసాని బాజి, దంతాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

KALLAM TEXTILES LIMITED

CIN-L18100AP1992PLC013860
NH-5, Chowdavaram, GUNTUR - 522 019.
Ph: 0863 - 2344010, 16 Fax: 0863-2344000,
E-mail Ids: corp@ksml.in & accsp@ksml.in
GSTIN: 37AAACK9363M1ZY

EXTRACT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTHS ENDED 31st DECEMER, 2022

(Rs.in Lakhs, except per share data)

PARTICULARS	Quarter Ended			Nine Months Ended		Year Ended
	31.12.2022	30.09.2022	31.12.2021	31.12.2022	31.12.2021	31.03.2022
	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Audited)
Total income from operations (net)	8401.47	10229.99	12750.62	30091.18	32870.49	45089.82
Net Profit/(Loss) for the period after tax	(641.11)	(1034.75)	340.80	(1346.08)	805.59	1181.00
Total Comprehensive income/(Loss) for the period (includes profit after tax and other comprehensive income after tax)	(628.77)	(1022.41)	353.14	(1309.07)	842.60	1274.89
Equity Share Capital	1056.21					856.38
Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of previous year)						8976.58
Earnings Per Share (EPS) (of 2/- each)						
a) Basic & Diluted EPS before extraordinary items	(1.21)	(1.99)	0.78	(2.72)	1.86	2.72
b) Basic & Diluted EPS after extraordinary items	(1.21)	(1.99)	0.78	(2.72)	1.86	2.72

Note: The above mentioned results are an extract of the detailed format of unaudited Financial Results for the Quarter and nine months ended 31st December, 2022 filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format unaudited Financial Results for Quarter and Nine Months ended 31st December, 2022 are available on the Stock Exchange Website (**www.bseindia.com**) and the Company's Website (**www.ksml.in**)

For Kallam Textiles Limited
Sd/- P. Venkateswara Reddy
(Managing Director)
DIN : 00018677

Place : Chowdavaram
Date : 14-02-2023

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

సీపీఐ పోరుబాట గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండల కేంద్రమైన మంగళవారం సీపీఐ పోరుబాట గోడపత్రికల ఆవిష్కరణ జరిగింది. సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ జగనన్న ఇళ్ళకు రూ.5 లక్షలు ఇవ్వాలని, పట్టణాలలో నిర్మించిన టిడ్కో ఇళ్ళను లబ్ధిదారులకు స్వాధీనపరచాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల 2న విజయవాడలో సీపీఐ ఆధ్వర్యంలో సీపీఐ పోరుబాట కార్యక్రమం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న కాలనీలలో ఇళ్ళు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జరిగే ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు పాల్గొంటారని అన్నారు. సీపీఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. అనంతరం సీపీఐ పోరుబాట వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నరసరావుపేట పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, మండల సహాయ కార్యదర్శి రొడ్డా అంజిరెడ్డి, మండల నాయకులు ముప్పూరి మధుసూదనరావు, తానం మత్తయ్య, మోహనరావు, అచ్యుతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధ్యాన బుద్ధవనం ప్రారంభించిన కేంద్ర మంత్రి

విశాలాంధ్ర-అమరావతి : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అమరావతిలోని ధ్యాన బుద్ధవనం, థీమ్ పార్క్‌ను కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. అనంతరం అమరలింగేశ్వర స్వామిని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్కే రోజా, పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు వసంతకుమారి దంపతులు తదితరులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు కలెక్టర్ శివశంకర్ లోతోటి, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వరిలో పంటకోత ప్రయోగం

విశాలాంధ్ర-శావల్యాపురం : మండలంలోని గుంటుపాలెం గ్రామంలో వరిపంట కోత ప్రయోగం నిర్వహించామని ఎంఈఓ పూరేటి ఆశోక మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని గుంటుపాలెం గ్రామంలోని కావూరి వెంకటేశ్వర్లు పొలంలో పంటకోత నిర్వహించగా ఎకరాకు 25 బస్తాల దిగుబడి నమోదయిందని తెలిపారు. ఈ పంటకోత ప్రయోగాల వలన దిగుబడి ఆధారంగా పంట నష్టం పరిహారం, పంటల బీమా లభ్యతకు ఉపయోగమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ స్టాటికల్ అధికారి ఆనంద్ గోపాలరావు, ఎంపీఈఓ ఆదాం, వీహెచ్‌ఏ ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

18న ఆశ్రమంలో శివకళ్యాణం

విశాలాంధ్ర-సత్తెనపల్లి : పట్టణంలోని గుంటూరు రోడ్‌లో వెలసివున్న శ్రీ సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివకళ్యాణం లింగోద్భవ కాల అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ వంశపారంపర్య ధర్మకర్త, మఠాధిపతులు చింతాడ లలితాంబ మాతాజీ మంగళవారం పేర్కొన్నారు. శివరాత్రి పర్వదినాన ఉదయం పంచామృత అభిషేకాలు, పార్వతి పరమేశ్వరులకు, గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వాములవారి, అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వాములకు త్రి కళ్యాణములు నిర్వహిస్తున్నామన్నారు. కళ్యాణం అనంతరం అన్నదానం జరుగుతున్నదన్నారు. రాత్రి 11 గంటలకు మహాశివుడు లింగరూపం ధరించిన సమయంలో విశేష ద్రవ్యములతో నమక చమక సహిత రుద్రాభిషేకములు నిర్వహిస్తున్నామన్నారు. కళ్యాణం, అభిషేకములలో పాల్గొనదలచిన భక్తులు 9491300312 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు. భక్తుల ప్రత్యక్ష, పరోక్షంలో కళ్యాణం, అభిషేకములు నిర్వహిస్తున్నామన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

విశాలాంధ్ర-శావల్యాపురం : పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకున్న సంఘటన మండలంలోని కొత్తలూరు గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై గళ్ళా రవికృష్ణ వివరాల ప్రకారం మండలంలోని కొత్తలూరు గ్రామ సమీపంలోని మంచినీటి ట్యాంకు వద్ద పేకాట ఆడుతున్నట్లు పక్కా సమాచారం అందడంతో సిబ్బందితో వెళ్లి పేకాటాడుతున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.9230లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎనిమిది మందిపై కేసు నమోదు చేశామని తెలిపారు. ఎస్సై వెంట కానిస్టేబుల్స్ ప్రదీప్, ఆదినారాయణ ఉన్నారు.

వసతి గృహ విద్యార్థులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-దుర్గి : మండల కేంద్రమైన దుర్గి ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహంలోని విద్యార్థులకు దుర్గి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.సతీష్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య కార్యకర్తలు విద్యార్థుల రక్త నమూనాలు సేకరించారు. ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించరాదని విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు ఎం.విజయలక్ష్మీ, యు.శివమ్మ, ఆశా కార్యకర్త అంకమ్మ, వార్డెన్ బెన్‌హర్ బాబు తదితరులు ఉన్నారు.

ఐక్యంగా ఉంటేనే సమస్యల పరిష్కారం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మాచర్ల : ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర డైరీని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులంతా ఐక్యంగా ఉన్నప్పుడే సమస్యల పరిష్కారానికి సాధ్యమవుతుందన్నారు. జర్నలిస్టులు కొద్దిపాటి జీతభత్యాలతో పనిచేస్తూ సమాజంలోని అవినీతిని వెలికితీస్తూ సమసమాజ నిర్మాణం కోసం పనిచేసే గొప్ప వ్యక్తులని అన్నారు. నియోజకవర్గంలోని జర్నలిస్టులందరికీ ఎప్పుడు తమ సహాయ సహకారాలు ఉంటాయన్నారు. జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ భవనానికి ఇప్పటికే స్థలాన్ని కేటాయించటం జరిగిందని, త్వరలో నిర్మాణ బాధ్యతలు కూడా తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, కమిషనర్ ఏలూరి వెంకట రమణ బాబు, ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షులు పాలబోయిన పాపారావు, సెక్రటరీ పఠాన్ జాన్ ఖాన్, కోశాధికారి ఆది విష్ణు యాదవ్, గౌరవ అధ్యక్షులు మాగులూరి రాంబాబు, పులుసు శ్రీనివాసరెడ్డి, పల్నాడు జానీ, కొత్తమాసు శ్రీరామమూర్తి, రామచంద్రారెడ్డి, కోటేశ్వర చారి, వేల్పుల దాసు తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాల పరిశీలన

విశాలాంధ్ర-కారంపూడి : స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను గురజాల సీనియర్ సివిల్ జడ్జి బీఎల్‌వీ శేషాద్రి మంగళవారం పరిశీలించారు. విద్యార్థినుల సమస్యలపై వచ్చిన వార్త కథనం మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ డిస్ట్రిక్ జడ్జి పీడీజే పార్థసారథి ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించామన్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నామన్నారు.

మార్చి 2న జరిగే మహా ధర్నా జయప్రదం చేయండి

పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతీవరప్రసాద్

విశాలాంధ్ర-వినుకొండ: సీపీఐ ఆధ్వర్యంలో జగనన్న కాలనీ ఇళ్ల లబ్ధిదారులకు రూ.ఐదు లక్షలు ఇవ్వాలని, టిడ్కో గృహాలు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 2న జరుగనున్న "చలో విజయవాడ" మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీవరప్రసాద్ విజ్ఞప్తి చేశారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా వినుకొండ పట్టణంలో మహాలక్ష్మమ్మ చెట్టు, శృంగార వనం కాలనీలలో మంగళవారం ఆ పార్టీ కార్యకర్తలు నాయకులు ఇళ్ల లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, టిడ్కో గృహాలను వెంటనే పంపిణీ చేయాలని కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తృత ప్రచారం చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్రంలో జగనన్న కాలనీలు, టిడ్కో గృహాల సందర్శన అనంతరం జగనన్న కాలనీ ఇళ్ల లబ్ధిదారులు ప్రభుత్వం ఇచ్చే రూ.లక్షా80వేలతో గృహాలు నిర్మించుకోలేక నానా అవస్థలు పడుతున్నారని, కావున ఒక్కొక్కరికి రూ.ఐదు లక్షలు చొప్పున ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్లకు అర్జీలు ఇచ్చామని, అయినా ప్రభుత్వ స్పందన కరువైన నేపథ్యంలో విజయవాడలో ఈనెల 22న సీపీఐ ఆధ్వర్యంలో మహాధర్నాను తలపెట్టామని ఈ ధర్నాను పార్టీ కార్యక్రమాల నేపథ్యంలో మార్చి రెండవ తేదీకి వాయిదా వేశామని, జిల్లా నుంచి లబ్ధిదారులు వేలాదిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. సీపీఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ జగనన్న ఇళ్లకు ఐదు లక్షలు, టిడ్కో గృహాలను వెంటనే పంపిణీ చేసేవరకు పోరాటం కొనసాగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము మాట్లాడుతూ లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించే ఈ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శులు పిన్ని బోయిన వెంకటేశ్వర్లు, ఎ.పవన్ కుమార్, రాయబారం వందనం, కొప్పురపు మల్లికార్జునరావు, సోడాల సాంబయ్య, మహిళా సంఘం నాయకురాలు గోవిందమ్మ, లక్ష్మమ్మ, రాములు, వెంకమ్మ, జల్లి వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్, రాజు, తిరుపతి రావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నాం: కిషన్ రెడ్డి

విశాలాంధ్ర-అమరావతి : సంప్రదాయ కళలు, కళా శిల్పాలతో అనునిత్యం విరాజల్లుతూ ప్రపంచ దేశాల్లో ఘన చరిత్రని సంతరించుకున్న ఏకైక దేశం భారత్ అని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు. దేశంలో బౌద్ధారామంగా విరాజ ల్లుతున్న పల్నాడు జిల్లా అమరావతిలో ధ్యాన బుద్ధవనం, థీమ్ పార్కులను మంగళవారం ప్రారంభించారు. అనం తరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన పూర్వీకులు మనకు అందించిన పురాతన సంప్రదా యాలు ప్రజలకు అందించడానికి కేంద్ర ప్రభుత్వం రూ.15 వేల కోట్లు వెచ్చించిందన్నారు. అమరావతిని స్మార్ట్ సిటీగా గుర్తించి రూ.500 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. బ్రిటిష్ కాలంలో వారు మన దేశ కళా సంపదను సంప్రదాయ శిల్పాలను తరలించారని, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆయా దేశాలను సంప్రదింపులు చేసి సుమారు 200 పైచిలుకు శిల్పాలను మన దేశానికి తరలించటంలో ప్రధాని ప్రధాన భూమిక నిర్వహించారని తెలిపారు. సర్వమతాల సమ్మేళనంగా భావిస్తూ స్వదేశ్ దర్శన్ ప్రసాద్ పేరుతో దేశంలో రూ.17 వేల కోట్లు వెచ్చించి పర్యాటక రంగాన్ని ముందుకు తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. తెలుగు రాష్ట్రాలలో వివిధ ప్రాంతాలలోని బౌద్ధారామాలతో పాటు పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పర్యాటక సాంస్కృతిక యువజన అభివృద్ధి శాఖ మంత్రి ఆర్కే రోజా మాట్లాడుతూ రాష్ట్రంలో చరిత్ర కలిగిన పర్యాటక సాంస్కృతిక కళా శిల్పాలతో పాటు అటు పర్యటక కేంద్రాలు ఇటు బౌద్ధారామాలు అటు ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు అభివృద్ధి చేసి భావితరాలకు అందించటమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు. ప్రసిద్ధికెక్కిన అమరావతి ధరణికోటతో పాటు రాష్ట్రంలో వివిధ బౌద్ధారామాలు పర్యాటక కేంద్రాలు అభివృద్ధి పరచటంలో కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం బౌద్ధారామ చరిత్ర కలిగిన మ్యూజియంను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో కలెక్టర్ శివ శంకర్, పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు వీర్రాజు, అమరావతి ఎంపీపీ మేకల హనుమంతరావు యాదవ్, ధరణికోట సర్పంచ్ మాదాసు పావని, బీజేపీ జిల్లా అధ్యక్షులు ఆలోకం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని కేంద్రమంత్రికి వినతి

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలో వేంచేసియున్న శ్రీ ప్రసన్న రామలింగేశ్వర స్వామి ఘాట్ రోడ్డు నిర్మాణానికి, కొండపైన దేవాలయ నిర్మాణానికి, కళ్యాణ మండపం నిర్మాణానికి, గిరి ప్రదక్షణ రోడ్డుకి నిధులు మంజూరు చేయాలని కేంద్రటూరిజం శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని వినుకొండ బీజేపీ నాయకులు కోరారు. వారు మాట్లాడుతూ కొండపై ఉన్న శ్రీ ప్రసన్న రామలింగేశ్వర స్వామి దర్శించుకునేందుకు భక్తులు 1000కి పైగా ఉన్న మెట్లు ఎక్క వలసి వచ్చేది. కొందరు దైవ భక్తులు కమిటీగా ఏర్పడి చందాలు వసూలు చేసి కొండపై ఆలయం వరకు ఘాట్ రోడ్డు అప్పటి శాసన సభ్యులు జీవీ ఆంజనేయులు శంకుస్థాపన చేసి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. 2019 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఘాట్ రోడ్డు నిర్మాణానికి కొంత నిధులు మంజూరు చేస్తామని ప్రకటించింది. కానీ నిధులు విడుదల చేయలేదు. అయినా ప్రస్తుత శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు చొరవతో నిర్మాణం జరుగుతుందని అన్నారు. మొత్తం 23 కోట్లు మంజూరు చేయాలని, దేవాలయాన్ని, ఘాట్ రోడ్డును టూరిజం శాఖ తీసుకుని అభివృద్ధి చేయాలని కేంద్ర టూరిజం శాఖ మంత్రిని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ యార్లగడ్డ లెనిన్ కుమార్, నాయకులు మేడం రమేష్, బిజెపి ఎస్సీ నాయకులు కల్వకుంట జాన్ బాబు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు నగట్టుపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభల నిర్మాణానికి చదలవాడ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-నరసరావుపేట: మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ వద్ద జరిగే తిరునాళ్ళకు సంబంధించి నిర్మించే చింతలపాలెం గ్రామ ప్రభకు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు మంగళవారం స్థానిక ఆయన కార్యాలయంలో రూ.లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా చదలవాడ మాట్లాడుతూ శివరాత్రి పర్వదినం ఎంతో పవిత్రమైందని తెలిపారు. త్రికోటేశ్వరస్వామి దయతో నరసరావుపేట ప్రాంతం ఎల్లప్పుడు ప్రశాంతంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, కడియం కోటి సుబ్బారావు, గ్రామ పెద్దలు నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, వినాయకరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పంటలు అధిక ధరకు కొనుగోలు

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్: పకృతి వ్యవసాయ విధానంలో పండించిన పంటలకు మార్కెట్ ధర కన్నా పదిహేను శాతం అధికంగా ధరలు చెల్లించి కొనుగోలు చేయడానికి మార్కెడ్ వారు, రైతు సాధికార సంస్థ, తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఎంవోయూ చేసుకోవడం జరిగిందని జాయింట్ కలెక్టర్, జిల్లాస్థాయి ప్రైజ్ కమిటీ అధ్యక్షులు ఏ శ్యాం ప్రసాద్ అన్నారు. నర్సరావుపేట లోని జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి ప్రైస్ కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళి, డిఎస్ఓ మోహన్ రావు, డిఎం సివిల్ సప్లై జి వరలక్ష్మి, డిపిఎం కె అమల కుమారి ఇతర జిల్లాస్థాయి ప్రైస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌ది విప్లవాత్మక పాలన

విశాలాంధ్ర-దుర్గి : రాష్ట్రంలో ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా ఎదిగేలా పాలనలో సీఎం జగన్ విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని ప్రభుత్వ విప్, మాచర్ల శాసన సభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని అడిగోప్పల గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి ప్రభుత్వం ప్రతి కుటుంబానికి అందిస్తున్న పథకాల లబ్ధి బ్రౌచర్‌ని ఎమ్మెల్యే అందజేశారు.ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్, పార్టీ మండల కన్వీనర్ ఉన్నం పెద్దబాయి, మండల ఉపాధ్యక్షుడు చల్లా వెంకమ్మశ్రీనివాసరావు, ఎంపీటీసీ షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కోటప్పకొండ తిరునాళ్ల విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: ఈ నెల 18వ తదీన కోటప్పకొండ తిరునాళ్లను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. మంగళవారం కోటప్పకొండలోని కళ్యాణమండపంలో స్థానిక శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డితో కలిసి శివరాత్రి ఉత్సవాలు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ క్లోరినేషన్, శానిటేషన్‌ను పరిశుభ్రంగా చేయాలని, వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఎక్కడికి అక్కడ తాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మహిళలకు ఇబ్బందులు కలగకుండా మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో చలివేంద్రాలను పైన కింద ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ప్రభలు వచ్చే దారిలో ఇబ్బందులు కలగకుండా రోడ్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. సమిష్టి కృషితో ప్రజలందరూ తిరునాళ్లను ఆస్వాదించేలా అన్ని శాఖలు కృషి చేయాలి అన్నారు. శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవాలు ఉదయం దైవదర్శనంతో పాటు సాయంత్రం జరిగే తిరునాళ్లను ప్రజలు అసౌకర్యానికి గురికాకుండా నిర్వహించాలన్నారు. కొండమీద కొండ క్రింద నిర్వహిస్తున్న కమాండ్ కంట్రోల్ రూములలో షిఫ్టులు వారీగా 24 గంటలు పని చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రబులు వచ్చే దారిలో వాహనాలు పార్కింగ్ ప్రదేశాలలో ట్రాఫిక్‌ను పకడ్బందీగా నియంత్రించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రవి శంకర్ రెడ్డి, ఏఎస్పీ బిందు మాధవ్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, పుడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, కోటప్పకొండ ఈవో వేమూరి గోపి వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకు ఔట్‌లెట్ల నిర్మాణం నిలుపుదల

విశాలాంధ్ర-కారంపూడి : మండలంలోని శంకరాపురం సిద్దాయి రెవిన్యూ గ్రామ పరిధిలో ఉన్న కాచవరం పంచాయతీలో సర్వే నెంబర్ 870-1ఏ1లో సుమారు 0.77 సెంట్లలో శ్రీ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం పెట్రోల్ బంక్ ఔట్‌లేట్ నిర్మాణం చేపట్టింది. ప్రభుత్వ అనుమతి లేకుండా శ్రీ సిమెంట్ యాజమాన్యం చేపట్టిన పెట్రోల్ బంక్ ఔట్‌లేట్‌లో మండల సర్వేయర్ ఖాన్, గాదేవారిపల్లి గ్రామ రెవెన్యూ అధికారి పసుపులేటి సైదులు విచారణ జరపగా నిర్మాణంలో కొంత ప్రభుత్వ భూమి ఉన్నట్లు నిర్ధారించి తాహశీల్దార్‌కు నివేదిక అందించారు. ప్రభుత్వ అనుమతి పొందకుండా నిర్మాణం చేపట్టడం, అందులోనూ ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని నిర్మించడం చట్టరీత్య నేరమన్నారు. ఈ మేరకు పెట్రోల్ బంక్ ఔట్‌లేట్ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని ఆదేశించామని తాహశీల్దార్ జి.శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

కస్తూర్బా పాఠశాల పరిశీలన

విశాలాంధ్ర-కారంపూడి : స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను గురజాల సీనియర్ సివిల్ జడ్జి బీఎల్‌వీ శేషాద్రి మంగళవారం పరిశీలించారు. విద్యార్థినుల సమస్యలపై వచ్చిన వార్త కథనం మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ డిస్ట్రిక్ జడ్జి పీడీజే పార్థసారథి ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించామన్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నామన్నారు.

చేసిన సాయం వివరిస్తున్నాం...

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : తమ ప్రభుత్వ పాలనలో మూడున్నరేళ్లలో అందిన సాయాన్ని వివరించేందుకే ప్రతి గడపకు వెళ్తున్నామని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పెదకూరపాడు మండలం పరిధిలోని హుస్సేన్ నగరం సచివాలయ పరిధిలోని రామాపురంలో ఎమ్మెల్యే పర్యటించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి మూడేళ్లలో ప్రభుత్వం ద్వారా అందిన సాయం గురించి వివరించారు. లబ్ధి వివరాలతో కూడిన కరపత్రాలు అందజేశారు. ఏమైనా సమస్యలున్నాయా అని తెలుసుకున్నారు. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మాగులూరి అనిల్ కుమార్, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, క్రాప వీర సింహం, సర్పంచ్ ప్రభుదాసు పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి గండం గట్టెక్కెనా..?

పేట చెరువులకు చేరుతున్న సాగర్ జలాలు
చెరువులు నింపటం అధికారులకు సవాలే

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఎండాకాలం వచ్చిందంటే చిలకలూరిపేట పట్టణ ప్రాంత ప్రజలకు నీటి కష్టాలు గుర్తుకువచ్చి ఆందోళన చెందటం సర్వధారణంగా మారింది. గతంలో తాగునీరు అందించే రెండు చెరువుల్లో నీరు అడిగంటి పోయి, సాగర్ జలాలు విడదల కాక ప్రజలు అనేక అవస్థలు ఎదుర్కొన్నారు. తాగునీటి ప్రత్యామ్నాయ మార్గాలు లేక, ముందు జాగ్రత్తలు తీసుకోకపోవటంతో ఇటువంటి పరిస్థితి వాటిల్లింది. అప్పట్లో ముఖ్యంగా శివారు కాలనీలలో తాగునీటి ట్యాంకర్ల కోసం పగలు, రాత్రి తేడా లేకుండా వేచి ఉండాల్సి వచ్చేది. తాగునీటి కోసం మహిళలు ఎక్కడికక్కడే రోడ్లెక్కి ఆందోళన చేసేవారు. చేతులెత్తేసిన అధికారులు అప్పట్లో యడవల్లి ఎత్తిపోతల పథకం నుంచి ఓగేరువాగు నీటిని పాత చెరువుకు నింపి, అక్కడి నుంచి పట్టణ ప్రజలకు అందించారు. ఇప్పటికే ఎండలు మండిపోతున్నాయి. రానున్న రెండు మూడు నెలల్లో ఈ సారి మరింతగా ప్రభావం చూపుతాయని వాతావరణ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. మరి రానున్న ఎండాకాలంలో తాగునీటి ఎద్దడి నివారణకు అధికారులు ఏం చర్యలు తీసుకున్నారు...?

చెరువులు నింపటం ఒక యజ్ఞం....

ప్రతి ఏడాది మంచినీటి చెరువులను నింపటం అధికారులకు యజ్ఞమే. పాత చెరువు పూర్తిగా శిధిలావస్థకు చేరుకోగా కొత్త చెరువలో మాత్రమే నీటిని నింపటానికి కృషి చేస్తుంటారు. గుంటూరు మేజర్ నుంచి చిలకలూరిపేట మంచినీటి చెరువులకు మంచినీరు అందుతుంది. చిలకలూరిపేట మేజర్ గుంటూరు మేజర్ కెనాల్ నుంచి 34 కిలోమీటర్ల మేర వ్యాపించి ఉంది. గతంలో ఈ ప్రాంతానికి సాగునీరు అందించే ఉద్దేశంతో 379 క్యూసెక్కుల నీటి సామర్థ్యంతో వీటిని నిర్మించారు. గుంటూరు బ్రాంచి కెనాల్ నుంచి 23 కిలోమీటర్ల దూరంలో పేట చెరువు మంచినీరు అందించే కొటప్పకొండ వద్ద ఆప్‌టెక్ నిర్మించి అక్కడి నుంచి నీటిని మంచినీటి చెరువుకు మళ్లిస్తారు. ఇక్కడే అసలు సమస్య మొదలవుతుంది. రైతులు ఈ మేజర్ పరిధిలో 26,076 ఎకరాల ఆయుకట్టు సాగులో ఉంది. ఇందులో 1,601 ఎకరాల భూమిలో వరిసాగు చేస్తుండగా మిగిలిన 24,475 భూమిలో వివిధ పంటలను రైతులు సాగుచేస్తున్నారు. నీరు వదిలినప్పుడెల్లా రైతులకు మున్సిపల్ అధికారుల మధ్య యుద్ధం మొదలౌతుంది. సాగునీటి కోసం రైతులు, తాగునీటి కోసం మున్సిపల్ అధికారుల మధ్య వివాదాలు కొనసాగుతుంటాయి.

వేసవిలో నీటి ఎద్దడి ఉండదు.. కమిషనర్

వేసవిలో నీటి ఎద్దడి ఉండదని, ఇందుకు ముందస్తుగానే అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు చెప్పారు. ఇప్పటికే కోటప్పకొండ తిరునాళ్ల సందర్భంగా సాగర్ జలాలు చెరువులకు వచ్చి చేరుతున్నాయని, రెండు చెరువులు నిండితే మూడు నెలల వరకు తాగునీటికి ఇబ్బందులు ఉండవన్నారు. దీంతో పాటు ఏప్రిల్‌లో మరోమారు సాగర్ జలాలు విడుదల చేసే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని ముందుస్తు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి: కాసా రాంబాబు

విశాలాంధ్ర-రొంపిచర్ల : జగనన్న కాలనీలలో మౌళిక సదుపాయాలు కల్పించాలంటూ సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సిమెంట్, ఇసుక, ఇనుము ధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు. ప్రభుత్వం జగనన్న కాలనీలలో పేదలకు పంపిణీ చేసిన ఇళ్ళ స్థలాలలో ఇళ్ళు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఇస్తున్న రూ.1.8 లక్షలు నగదు సరిపోవటం లేదని అన్నారు. పెరిగిన ఇంటి మెటీరియల్స్‌తో ప్రభుత్వం ఇచ్చే నగదు చాలక అప్పులపాలవుతున్నారని, రూ.5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం ఉచితంగా ఇనుము, ఇసుక, సిమెంట్ పంపిణీ చేయాలని అన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ సుబ్బారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నరసరావుపేట పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, మండల సహాయ కార్యదర్శి రొడ్డా అంజిరెడ్డి, మండల నాయకులు ముప్పూరి మధుసూదనరావు, తానం మత్తయ్య, అచ్యుతరెడ్డి, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

18న ఏలేశ్వర స్వామి గుట్టకు లాంచీ సర్వీసులు



విశాలాంధ్ర-విజయపురిసౌత్ : ఈ నెల 18న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏపీ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అనుపు నుంచి ఏలేశ్వరస్వామి గుట్ట(మల్లయ్య గట్టు)కు ప్రత్యేక లాంచీ సర్వీసులను నడపనున్నట్లు స్థానిక లాంచీ స్టేషన్ మేనేజర్ భైరవ స్వామి మంగళవారం తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ కరోనా కారణంగా గత మూడేళ్ళుగా ఏలేశ్వరస్వామి గుట్టకు లాంచీలు నిలిచాయని తిరిగి పునరుద్ధరించినట్లు పేర్కొన్నారు. ఈ నెల 18న ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు లాంచీ సర్వీసులు అనుపు నుంచి అందుబాటులో ఉంటాయన్నారు. పెద్దలకు రూ.200, పిల్లలకు రూ.150 టిక్కెట్ ధరను నిర్ణయించినట్లు పేర్కొన్నారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నెంబర్ 9705188311ను సంప్రదించాలన్నారు.

18న శివపార్వతీ కల్యాణమహోత్సవం

విశాలాంధ్ర-వినుకొండ: పాత మార్కెట్ వద్ద గల శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత ప్రసన్న రామ లింగేశ్వర స్వామి వారి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 18న సాయంత్రం గం.6.30ని. శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత ప్రసన్న రామలింగేశ్వర స్వామి వారికి శివపార్వతీ కల్యాణ మహోత్సవం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. వినుకొండ పట్టణ పురోహితులు పురోహిత సామ్రాట్ డాక్టర్ యడవల్లి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో దేవాలయ అనువంశిక ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ వేదమూర్తులు చంగపల్లి ప్రసాద్ శర్మ, ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబర్ బ్రహ్మశ్రీ వేదమత్తులు వేలమూరి శేష సాయి శర్మ సహకారంతో జరుపుటకు ఆలయ కమిటీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు నిర్ణయించారని, కళ్యాణ మహోత్సవంలో పాల్గొనదలచిన దంపతులు సంప్రదించగలరని ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కొల్లిపర సుబ్రహ్మణ్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు ఆకుల పావని, వేలమూరు శేష సాయి శర్మ పాల్గొన్నారు.

యువగళం విజయవంతం కోరుతూ పాదయాత్ర

విశాలాంధ్ర-వినుకొండ: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో చేస్తున్న పాదయాత్ర విజయవంతం కావాలని మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం చింతపల్లి గ్రామం నుంచి శ్రీశైలంకి స్వాములు పాదయాత్రగా వెళుతున్న సందర్భంగా పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు ఆదేశాల మేరకు పట్టణ పార్టీ అధ్వర్యంలో 32 వార్డు పార్టీ ఆధ్వర్యంలో మేళతాళాలతో స్వాగతం పలికి ఊరేగింపుగా కారంపూడి రోడ్ లోని దర్గాల దగ్గర నుండి మార్కాపురం రోడ్డులోని అయ్యప్ప స్వామి దేవస్థానం వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 32 వార్డు పార్టీ ప్రెసిడెంట్ చిరుమామిళ్ల కోటేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పీవీ సురేష్ బాబు, వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి, పులి నాగరాజు, టీడీపీ నాయకులు గంగినేని రాఘవ, దుల్ల నాగార్జున, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.22 కోట్లతో రహదారుల నిర్మాణం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నరసరావుపేట: మహాశివరాత్రి పర్వదినం రోజు కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి తిరుణాల సందర్భంగా కొండకు లక్షలాదిగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రూ.22 కోట్ల వ్యయంతో కొండకు వచ్చే రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేశామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. కోటప్పకొండ తిరుణాల పనులను పరిశీలించేందుకు ఎమ్మెల్యే మంగళవారం కోటప్పకొండలో పర్యటించారు. ఈ సందర్భంగా కోటప్పకొండకు వెళ్లే రోడ్ల మరమ్మతులు, నిర్మాణాలను, అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి, పుడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, దేవాలయం ఈవో గోపి, రూరల్ సీఐ భక్తవత్సల రెడ్డితో పాటు పనులు అధికారులు పాల్గొన్నారు.

క్యాంపస్ డ్రైవ్‌లో నూటన్స్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-మాచర్ల : స్థానిక నూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మహేంద్ర కంపెనీ సంస్థ నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో 66 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించినట్టు ఆ కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి తెలిపారు. క్వాలిఫైడ్ అధ్యాపకులతో కళాశాలలో విద్యను బోధించటం జరుగుతుందని, ఏటా వందలాదిమంది విద్యార్థులకు ప్రముఖ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలను పొందటం సంతోషకరమన్నారు. ప్రిన్సిపాల్ జగదీశ్వర్ రెడ్డి, డీన్ సందీపరెడ్డి పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

పల్నాడు జిల్లా, ఈపూరు మండలం, కొచ్చర్ల గ్రామం, డోరు నెం.1-75 రు కాపురస్తులు **తూమాటి రామ కోటేశ్వరరావు** గారి కుమారుడు **తూమాటి కోటేశ్వరరావు (సెల్ : 76808 79643)** అను నేను నా పేరిట గల **పాస్‌పోర్ట్ నెం. T3498079** ఒరిజిన లేను **ది.08-02-2023**న కొచ్చర్ల నుండి ఈపూరుకు బైకుపై జిరాక్సు నిమిత్తం వెళ్లుచుండగా మార్గమధ్యలో పోగొట్టుకున్నాను. ఎవరికైనా సదరు పాస్‌పోర్ట్ దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

ప్రకటన
మహారాజశ్రీ మాచర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S NO : 251/2022.

బిట్వీన్,
మద్దికర రామకృష్ణారెడ్డి - వాది.
వర్సెస్,
గంగవరపు సుబ్బారెడ్డి - ప్రతివాది.

To,
గంగవరపు సుబ్బారెడ్డి తండ్రి వెంకటేశ్వరరెడ్డి, వయస్సు 33 సంవత్సరములు, వ్యాపారం, R/o. 3వ వార్డు, నెహ్రూ నగర్, 4వ లైను, డోర్ నెం. 15-1-878/33, మాచర్ల పట్టణము మరియు మండలము, పల్నాడు జిల్లా.

పైన తెలిపిన దావాను వాది మీపై ప్రామిసరీ నోటును ఆధారము చేసుకుని, దావా దాఖలు చేయగా మీకు కోర్టు వారు సమన్లుకు ఆర్డరు వేయగా, మీకు ఎన్ని పర్యాయములు సమన్లు నిమిత్తము భత్తా చెల్లించినసూ మీరు సమన్లు తీసుకొని యుండలేదు. కావున మీకు వాయిదా నిమిత్తము **ది.02-03-2023 కు** వాయిదా అయి ఉన్నది. ఆ దినమున మీరు స్వయంగా కానీ వకీలు ద్వారా కానీ **ఉదయం 10:30 గంటలకు** హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు యున్న యెడల తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు దావా తీర్మానము జరుపబడును.

వాయిదా ది. 02-03-2023.

చిలమకూరి నాగిరెడ్డి,
అందుగుల బాలకోటి
వాది తరఫు న్యాయవాది మాచర్ల-522426.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

క్యాన్సర్ వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర - వేటపాలెం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో ఆజాది కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా వేటపాలెం మండల వైద్య ఆరోగ్యశాఖ అధికారులు,కార్యకర్తలు వేటపాలెం ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్నెస్ సెంటర్ పరిధిలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 'సైకిల్ ఫర్ హెల్త్' అనే నినాదంతో మెగా సైక్లోథాన్ ఈవెంట్‌తో అవగాహన కల్గించారు. ఈ సందర్భంగా ప్రాథమిక వైద్యాధికారి ఎం. ప్రభాకర్ మాట్లాడుతూ సైక్లింగ్ చేయడం వలన కండరాలు బలపడతాయని, శరీరంలో అధిక క్యాలరీలు తగ్గించవు కోవచ్చని రక్తపోటును నియంత్రిస్తూ గుండె ఆరోగ్యం పెంపొందించుకోవచ్చని మధుమేహం ఊబకాయాలు తగ్గించవచ్చని తెలిపారు. హెల్త్ మేళాలో బిపి, షుగర్, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఐడిలను జనరేట్ చేశారు. కార్యక్రమంలో పాలుగోన్నా అధికారులు సిహెచ్ఓ, ఎంఎల్‌హెచ్ పి.దేవరపల్లి శిరోరాణి, సిపిఎంఒ పి వెంటేశ్వర్లు, ఎంపీఎంఓ సిహెచ్.శేషుబాబు ,సిహెచ్ ఓ ఎన్.గురవమ్మా ,పిహెచ్ ఎన్ ఎమ్.మేరీ భూషణం, హెచ్‌వి మార్తమ్మ తదితరులున్నారు.

అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర - బల్లికురవ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులలో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో కృష్ణ హెచ్చరించారు. మంగళవారం నక్కబొక్కలపాడు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు.ప్రతిరోజు కూలీలకు 250 రూపాయల వేతనం తగ్గకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.రోజువారి మస్టర్లలో ఎలాంటి అక్రమాలు జరిగిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.అనంతరం వేమవరం గ్రామంలోని జగన్ అన్న కాలనీలోని నూతనంగా నిర్మిస్తున్న ఇళ్లను పరిశీలించి,లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలన్నారు.

బీమాతో కుటుంబాలకు భరోసా

విశాలాంధ్ర - బల్లికురవ : కుటుంబంలో ఎవరైనా పెద్దదిక్కు చనిపోతే వైఎస్ఆర్ బీమాతో రాష్ట్ర ప్రభుత్వం ఆ కుటుంబానికి భరోసా కలిపిస్తున్నారని ముక్తేశ్వరం గ్రామ సర్పంచ్ మసిముక్కల.లక్ష్మి అన్నారు.ముక్తేశ్వరం గ్రామానికి చెందిన పఠాన్.నాగూర్ చనిపోవడంతో వైఎస్ఆర్ బీమా ద్వారా పదివేల రూపాయలను మట్టి ఖర్చు నిమిత్తం నా గురు కుటుంబానికి మంగళవారం అందజేశారు.పంచాయతీ కార్యదర్శి బాజీబీ, వెల్ఫేర్ అసిస్టెంట్,శంకర్ రెడ్డి,గ్రామ వాలంటీర్లు తదితరులు ఉన్నారు.

పశుజాతిలో ఆవు శ్రేష్టం

విశాలాంధ్ర - అద్దంకి : పశుజాతిలో ఆవుశ్రేష్ఠమని, ఆవుపాల ఉత్పత్తులు, నెయ్యి, మూత్రం అమూల్యమని, అనేక రుగ్మతలను పోగొట్టే ఓషధాలని అద్దంకి పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా,మోహనరావు అన్నారు.కౌహక్ డే సందర్భముగా మంగళవారం పట్టణంలోని విశ్వభారతి కళాశాల ఎదురుగా ఉన్న గోశాల నందు గోసంరక్షక సభ్యులు గోవులను ఆలింగనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న గోసంరక్షణ సమితి బాధ్యులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ విషాన్ని హరించే శక్తి ఆవుపాలకు ఉందని,గోమూత్రం ప్రపంచంలోనే సర్వోత్తమమైన కీటకనాశిని,వైద్యశాస్త్రానికి అంతుబట్టని వ్యాధులను నయంచేసే శక్తి గోమూత్రానికి ఉందన్నారు.గోసంరక్షణ అనేది స్వతంత్ర సముపార్జన కన్నా తక్కువకాదని చెప్పిన గాంధీజీ మాటలను, గోవును చంపితే మనిషిని చంపిననట్లే అన్న ఏసుక్రీస్తు మాటలను ఆయన గుర్తు చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ గోవు రైతు నేస్తమని,ఒక గోవు ఉంటే రెండు ఎకరాలకు కావలసిన పశువు పేడ దొరుకుతుందని,ఇంటిల్లిపాదికి పాలు,పెరుగు సమకూరుస్తుందన్నారు.

కార్మికుల కష్టం కార్పొరేట్లపాలు: ఏఐటీయూసీ

విశాలాంధ్ర - బాపట్ల : కార్మికుల కష్టం కార్పొరేట్ సంస్థలకు ప్రధానమంత్రి మోదీ దోచిపెడుతున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకట్ సుబ్బయ్య తెలిపారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏఐటీయూసీ విస్తృత కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు షేక్ కరిముల్లా అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ దేశంలో 28 ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేట్ సంస్థలకు అప్పగిస్తూ బ్యాంకుల విలీనం పేరుతో తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ఆంధ్రాబ్యాంక్ పేరును లేకుండా చేశారన్నారు. కార్పొరేట్ శక్తులైన అదాని, అంబానీతో పాటు మరి కొంతమందికి రూ. 70 వేల కోట్ల దోచిపెట్టిన ప్రధాన మోదీకి దేశ ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డులో దాచుకున్న రూ. 1200 కోట్లు ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వాడుకోగా గత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ బోర్డు నుండి రూ.600 కోట్లు వాడుకున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు పెండింగ్ కేసులు సుమారు 33 వేలకు దాటిపోయాయన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాన్ని ఉపేక్షించేది లేదని తెలిపారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీల్లో పనిచేసే కార్మికులు యూనియన్లు ఏకమై గత 700 రోజులు పైబడి విశాఖలో ఉద్యమం చేస్తున్న ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడా లేకుండా ఉందన్నారు. మునిసిపల్ కార్మికుల సమస్యలపై సివిల్ సప్లయర్స్ అమాలి కార్మికుల సమస్యలపై నిత్యం పోరాటాలు జరుపుతున్న ఏఐటీయూసీ నాయకత్వాన్ని కార్మికులందరూ సంఘటితంగా బలపరచాలని కోరారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ జిల్లాలో నూతన కమిటీలు ప్రతి రంగంలో ఏర్పాటుకు కార్మికులు సన్నద్ధం కావాలని తమ సమస్యలు పరిష్కారం కొరకు ఐక్యంగా ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ జేబీ శ్రీధర్, జిల్లా కోశాధికారి ఎస్.అంజిరెడ్డి, చీరాల ఏఐటీయూసీ నాయకులు బాసి పిడయ్య, సిహెచ్ ప్రకాష్, రేపల్లె నాయకులు పి.బిక్షాలు ఆటో రంగ కార్మికులు సివిల్ సప్లయర్స్ కార్మికులు పాల్గొన్నారు.

ఆరోగ్యం కావాలంటే ప్రతి రోజు సైకిల్ తొక్కండి: కలెక్టర్

విశాలాంధ్ర - చీరాల : ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరు సైకిల్ తొక్కడం ఎంతో ఉత్తమమని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. మంగళవారం చీరాలలో ఆరోగ్యం కోసం సైకిల్ ర్యాలీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ బెలూన్‌లను గాలిలోకి ఎగురవేసి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ నిరంతరం సైకిల్ వాడకం ద్వారా శరీర దారుఢ్యం మెరుగుతుందని, మానసిక ఒత్తిడి నుంచి విముక్తి కల్పిస్తుందని అన్నారు. విద్యార్థి దశ నుంచే సైకిల్ వాడడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని, సైకిల్ తొక్కడం అలవాటుగా మారాలని అన్నారు. వాహనాల వినియోగం తగ్గితే పెట్రోల్, డీజిల్ కొరత అధిగమించవచ్చని, కాలుష్యాన్ని, నియంత్రించవచ్చని, పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని, మొక్కలు నాటితే అవి పెరిగి పెద్దవయ్యాక వాతావరణం సమతుల్యతకు ఎంతో ఉపకారిస్తుందని అన్నారు. విద్యార్థులంతా చక్కగా చదువుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, భావి తరాలకు మంచి వాతావరణం కల్పించాలని సూచించారు. అనంతరం చీరాల మున్సిపల్ కార్యాలయం నుంచి ఒకటిన్నర కిలోమీటర్‌కు పైగా దూరమున్న మార్కెట్ సెంటర్‌లోని విజయ స్థూపం వరకు సైకిల్ ర్యాలీలో కలెక్టర్ పాల్గొని సైకిల్ తొక్కి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ విజయమ్మ మాట్లాడుతూ విద్యార్థులంతా ప్రతిరోజు సైకిల్ తొక్కి ఆరోగ్యాన్ని పదికాలాలు చల్లగా ఉంచుకోవాలని, మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉందని పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులంతా భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీవో పి సరోజినీ, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, మునిసిపల్ కమిషనర్ ఐసయ్య, తహసిల్దార్ ప్రభాకర్, వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - బల్లికురవ : గ్రామాల్లో ఎవరైనా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సీతారత్నం హెచ్చరించారు. మంగళవారం మండల పరిధిలోని వేమవరం గ్రామంలోని సర్వేనెంబరు 52,53, 54, 55, 56, 57, 58, 59 లోని 53 ఎకరాల ఊర చెరువును తహసీల్దార్ పరిశీలించారు.ఆర్ అండ్ బి రహదారి పక్కనే ఎకరం సుమారు 50 లక్షల ధర పలుకుతుండడంతో ఇటీవల కొందరు చెరువుని ఆక్రమించే క్రమంలో చిల్ల చెట్లను తొలగిస్తుండగా కొందరు గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న వేమవరం గ్రామ రెవిన్యూ అధికారులు చెరువును పరిశీలించి ఆక్రమణలు జరుగుతున్నట్టు తహసీల్దార్‌కు సమాచారం అందించడంతో, తహసీల్దార్ ఆదేశాల మేరకు చిల్ల చెట్లు తొలగింపు పనులు నిలిపివేశారు. మంగళవారం తహసీల్దార్ చెరువును పరిశీలించి చెరువుకు రెండు వైపులా ప్రభుత్వ స్థలమని బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ చెరువులు, కుంటలు, దేవుడు మాన్యాలు ఎలాంటి ప్రభుత్వ భూములు అయినా ఆక్రమించుకుంటే వారి పైన చర్యలు తప్పవన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలలో ఉన్నందు వలన గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టరాదనరు. ఆక్రమణలపై ఉన్నత అధికారులకు నివేదిక అందించి వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.ఈమె వెంట వీఆర్వో పూర్ణిమ, సర్వేర్ ముక్కెంటేశ్వరరావు ఉన్నారు.

నేటి నుంచి చౌడేశ్వరి అమ్మవారి జ్యోతిర్మయి మహోత్సవాలు

విశాలాంధ్ర - చీరాల: చీరాల మండలంలోని దేవంగపూరి గ్రామపంచాయతీలో నేటి నుండి చౌడేశ్వరి అమ్మవారి జ్యోతిర్మహొత్సవములు జరుగుతాయని ఇరవైనాలుగు ముఠాల సేనాధిపతులు, గ్రామ రైతులు తెలిపారు. మంగళవారం అమ్మవారి ఇంటి పాటదారులైన గుండ్లపల్లి శ్రీనివాసరావు ఇంటి వద్ద విలేఖరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ నేటి నుండి దేవంగపూరి గ్రామంలో అమ్మవారి ఇల్లు పాటదారుని స్వగృహంలో అమ్మవారిని ప్రతిష్ఠించి అమ్మవారిని షొడోప చారములతో, సహస్రనామార్చనలతో పూజాకార్యక్రమాలు నిర్వహించ బడుతాయని అన్నారు. ఉదయం ఎనిమిది గంటలకు ఆజ్ఞ మహోత్సవము అమ్మవారి ఇంటి నుండి బయలుదేరి, బాణ, ఈటె, కత్తి, ఖుస్తి, విచిత్ర వేష ధారణలు, దండకము, కోలాటములు, మేళతాళాలతో అంగరంగవైభవంగా జరుగుతాయని, రాత్రి ఏడు గంటలకు కుమార సమ్మేళన మహోత్సవము మంగళ వాద్యములతో, బాణా సంచాలతో, పుష్ప అలంకరణ జరుగుతుందని అన్నారు. రాత్రి పదకొండు గంటలకు అమ్మవారి జ్యోతి ప్రజ్వలనం జరుగునని, పదహారవ తేదీన రాత్రి ఏడు గంటలకు అన్న సంతర్పణ కార్యక్రమం జరుగునని, అలానే పదేహేడవ తేదీన రాత్రి ఆరు గంటలకు కొత్త కుమారుల సేవ బయలు దేరునని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా దేవంగ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు బట్టా మోహనరావు,అధ్యక్షుడు కులమా రాహుల్ జి,ప్రధాన కార్యదర్శి యారాసు అరుణ్ బాబు,కోశాధికారి చింతా రామకృష్ణ,అసోసియేట్ ప్రెసిడెంట్ బండ్ల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ బూసం శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ గుంటూరు బ్రహ్మ వెంకట సుబ్బారావు, సేనాధిపతులు గుంటూరు రవి కుమార్,గుత్తి బాల సుబ్రహ్మణ్యం, నాసిక జగన్మోహన్ రావు పాల్గొన్నారు.

అభివృద్ధి ఎక్కడ..?

విశాలాంధ్ర - భట్టిప్రోలు : గ్రామ పంచాయతీలో అభివృద్ధి ఎక్కడ కనిపించడంలేదు. పంచాయతీకి ప్రజల నుంచి వస్తున్న లక్షాలాది రూపాయల ఆదాయం ఏమౌంతుందంటూ మంగళవారం జరిగిన భట్టిప్రోలు మేజర్ పంచాయతీ సమావేశం రసాభాసగా సాగింది. గ్రామ పంచాయతీకి పలు రూపాల్లో వస్తున్న ఆదాయం ఎక్కడ ఖర్చు చేస్తున్నారు. గ్రామంలో అభివృద్ధి అనేది కనిపించడంలేదంటూ అధికార, ప్రతిపక్ష వార్డు సభ్యులు సమావేశంలో ముక్త కంఠంతో నిలదీశారు. ప్రతి సమావేశంలో మా వార్డులో పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేయాలని వేడుకుంటున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించారు. ఏ పనులు జరగనప్పుడు మేమెందుకు ఈ సమావేశాలు ఎందుకు సమావేశం పేరుతో ప్రజాధనాన్ని ఖర్చు చేయడం తప్ప ప్రయోజనం ఏముంది. సమావేశానికి వచ్చి ఉపయోగం ఏటిమి అంటూ ఆగ్రహం వ్యర్తం చేశారు. సర్పంచ్ భర్త ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారంటు మండి పడ్డారు. వార్డులో ప్రజలకు మొహం చూపించలేకపోతున్నాము అంటూ అధికార పార్టీ సభ్యులు తమ ఆవేదనను వెళ్ళగక్కారు. వార్డు సభ్యుల అభ్యంతరాలు, సమస్యలను పరిగణనలోకి తీసుకోకుండా మీ ఇష్టానుసారంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. సమావేశాలు నిర్వహించు కోవడం వల్ల ఉపయోగం ఏమిటని కార్యదర్శిపై ప్రశ్నల వర్షం కురిపించారు.

ఈకేవైసీ నమోదు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : రబీ పంటకు సంబంధించి మండలంలో ఈ-క్రాప్ బుకింగ్ ఈకేవైసీ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి వీఏఏలకు ఆదేశించారు. రబీ పంటకు సంబంధించి మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులు చేస్తున్న ఈ-క్రాప్ బుకింగ్ ఈకేవైసీ నమోదు ప్రక్రియను మంగళవారం ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ-క్రాప్ బుకింగ్ ఈకేవైసీ నమోదుకు సంబంధించి మండల ప్రోగ్రెస్ చాలా తక్కువగా ఉందన్నారు.ఈ విషయంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రత్యేక చొరవ తీసుకుని మండలంలోని గ్రామాల్లో ఈ-క్రాప్ బుకింగ్ ఈకేవైసీ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పీఎం కిసాన్ పథకానికి సంబంధించి మండలంలోని రైతులు తమ గ్రామ పరిధిలోని రైతు భరోసా కేంద్రాలను సందర్శించి గ్రామ వ్యవసాయ సహాయకులను కలసి ఆధార్ కార్డు ఇచ్చి ఈ కేవైసీ చేయించుకోవాలని సూచించారు.ఎంపీడీవో వెంట ఏఈఓ శ్రీనివాసరావు, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధిపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - రేపల్లె : క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ మల్లి కార్జునరావు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల విద్యార్థులతో మంగళవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న ప్రజల జీవన విధానం, కల్తీ ఆహార పదార్థాలు, ఆల్కహాల్, సిగరెట్, గుట్కా లాటి వాటి వలన ఎక్కువ మంది క్యాన్సర్ వ్యాధి బారిన పడుతున్నారని అన్నారు. ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం, ఆరోగ్య కరమైన జీవన విధానాన్ని పాటించటం ద్వారా క్యాన్సర్ ముప్పు నుండి కాపాడుకోవచ్చు అని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయ సారధి, ప్రభుత్వ వైద్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

19న పూనూరులో కంటి వైద్యశిబిరం

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని పూనూరు గ్రామంలో ఈనెల 19న కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పూనూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈరపనేని వాసు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, శంకర్ కంటి వైద్యశాల, పెద్దకాకాని జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సౌజన్యంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూనూరు ఉన్నత పాఠశాలలో కార్యక్రమం నిర్వహిస్తారని ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. తదితర గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బత్తుల కోటేశ్వరరావు, బట్టు శ్రీనివాసరావు, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ తొక్కండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి

విశాలాంధ్ర - అద్దంకి : సైకిల్ వాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మోదేపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డా.జయచంద్ర పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం మోదేపల్లి ఆరోగ్యకేంద్రం, పట్టణ సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, విద్యార్థులు సంయుక్తంగా సైకిల్ వాడడం వలన సమకూరే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తూ పట్టణంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి నిత్య జీవితంలో సైకిల్ వాడడం వలన రోగాలు దరిచేరవన్నారు. పలు వ్యాధులను అరికట్టవచ్చ న్నారు. చర్మం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. బీపీ,షుగర్ వంటి వ్యాధులు అరికట్టవచ్చున్నారు. కార్యక్రమంలో అద్దంకి సీఐ రోశయ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అధికార కాంక్షతోనే జగన్ డ్రామాలు

విశాలాంధ్ర చీరాల: దొంగే దొంగ అన్నచందంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తిరుందని అధికార కాంక్షతో కోడి కత్తి డ్రామాలడారని చీరాల టీడీపీ ఇంచార్జి మద్దులూరి మాలకొండయ్య అన్నారు. మంగళవారం చీరాల టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికార దాహంతో సొంత బాబాయ్‌నే పొట్టన పెట్టుకున్నారని సీబీఐ అధికారులు నోటీసులు ఇచ్చేసరికి ఎం చేయాలో తోచక రివర్స్ డ్రామాలడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌతావరపు జనార్ధన్, గజవెల్లి శ్రీనివాస్, బొగ్గుల పార్థసారథి, సుబాని, కొమ్మనబోయిన రజని, షైక్ మొహుద్దీన్, బిట్రా చైతన్య, రత్నబాబు, లావణ్య, అవ్వారు దేవి శివకుమారి, పడవల లలిత, కొత్రపు నాగేశ్వరి, విజయలక్ష్మి, సయ్యద్ బాజి, దొడ్డు శామ్యూల్, తేలప్రోలు నాగేశ్వరరావు, జంగిలి భాస్కర్, వెంగళ భరత్, బండారు మల్లికార్జున, యర్ర శివ నాగ మల్లీశ్వరి, రబ్బానీ, ఆజాం, రాజాక్ తదితురులు పాల్గొన్నారు.

వీఆర్వో మృతి.. పలువురు నివాళి

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని అనంతవరం గ్రామ వి. ఆర్. ఎ దాసరి సంపూర్ణ రావు (60) మృతి చెందాడు. యద్దనపూడి తహసీల్దార్ వెంకట రెడ్డి మృతునికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. పది వేల రూపాయలు అందించారు.మృతునికి భార్య హేమలత కుమారుడు రత్న కిషోర్,కోడలు సంధ్య, మనుమడు, మనుమరాలు ఉన్నారు తహసిల్దార్ వెంట వి. ఆర్. ఒలు శేషుబాబు,రవి, వి. ఆర్. ఎ లు అశోక్, సుబ్బారావు, మీరసా, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

ఆమంచిని కలిసిన ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి పేర్నాటి

విశాలాంధ్ర-పర్చూరు: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చీరాల మాజీ ఎమ్మెల్యే, పర్చూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు. తన గెలుపుకు కృషి చేయాలని ఆయన కోరారు.

'ఆమంచి'కి అభినందనలు

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరు నియోజకవర్గ వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్లు, సహ కన్వీనర్లు మున్నంగి వీరయ్య, షేక్ రఫీ, షేక్ మాలిక్, బత్తిన చంద్రశేఖర్, గుంజి వేణు మంగళవారం నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్‌ను కలిసి ధన్యవాదములు తెలిపారు. జగనన్న సంక్షేమ పాలనను ప్రజలకు చేరువ చేస్తూ...ప్రతిపక్షాలు చేస్తున్న అసత్యాలను తిప్పికొట్టేలా పనిచేయాలని ఆమంచి వారికి సూచించారు.

అమరులకు నివాళులు

విశాలాంధ్ర- బాపట్ల టౌన్ : కాశ్మీర్ ప్రాంతంలో పుల్వామ ఉగ్ర దాడులలో అసువులు బాసిన విరజవాన్‌లకు బాపట్ల మాజీ సైనిక సంక్షేమ సంఘం సభ్యులు ఘన నివాళులు అర్పించారు. పట్టణంలోని విజయలక్ష్మి పురం నందు గల మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు తాంద్ర సాంబశివరావు నేతృత్వంలో పురవీధుల్లో అమర వీరులకు నివాళులు అర్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాంద్ర మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి 14వ తేదీని దాడులలో 40 మంది జవాన్‌లు అమరులు అయ్యారన్నారు. అమర జవాన్ల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ దేశంలో ఫిబ్రవరి 14ను బ్లాక్ డేగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మాజీ సైనికుల జెట్టి జోసఫ్,గిరి,కరిం బిగ్ పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు జలగం వెంగళరావు

విశాలాంధ్ర- బాపట్ల టౌన్ : రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరుపేదల పాలిట మూర్తీభవించిననేత నేటి తరాలకు ఆదర్శప్రాయుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు అని మాలమహానాడు అధ్యక్షులు శీలం రోజన్ బాబు తెలియజేశారు. మంగళవారం ఆయన వర్ధంతిని పురస్కరించుకుని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ సీఎం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రో జన్ మాట్లాడుతూ బాపట్ల టౌన్ డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ మార్గ్ నందు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం రాజకీయాలలో ఎందరికో ఆదర్శంగా నిలిచిన వ్యక్తి జీవిత చరిత్రను పిల్లల పాఠ్యాంశం చేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో దగుమల్లి శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు సెబ్ ఆధ్వర్యంలో వాహనాల వేలం

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరు సెబ్ కార్యాలయంలో 16వ తేది గురువారం జరిగే వాహనాలు అమ్మకమునకు జరిగే వేలములో పాల్గోనాలని సెబ్ సిఐ యశోధరదేవి మంగళవారం ప్రకనటలో తెలిపారు. పట్టుబడిన ఐదు వాహనాలను సాయంత్రం 3 గంటలకు వేలం జరుగుతుందన్నారు.

తొలిగించిన ఫ్లెక్సీలు

విశాలాంధ్ర-పర్చూరు: శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో పర్చూరులోని ప్రధాన రహదారులకు ఇరు వైపుల ఉన్న రాజకీయ ఫ్లెక్సీలను తొలిగించాలని అధికారులు 13వ తేది సోమవారంవరకు గడువు విధించారు. స్పందించని వారి ఫ్లెక్సీలను మంగళవారం గ్రామకార్యదర్శి కట్టా రాణి ఆదేశాల మేరకు పంచాయతీ సిబ్బంది ఫ్లెక్సీలను తొలిగించారు. పార్టీల ప్రతినిధులు ఎన్నికల నియమావళిని పాటించాలని ఎంపిడిఓ లక్ష్మీదేవి తెలిపారు. రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగులు వేయాలని తెలిపారు.

విద్యార్థులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - భట్టిప్రోలు : మండలంలోని ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు పూర్వ విద్యార్థులు టీ షర్టులను పంపిణీ చేశారు. విదేశీ విద్యార్థులు, ఉపాధ్యాయులతో జూమ్ యాప్ ద్వారా ఆంగ్ల భాషలో సంభాషిస్తున్న విద్యార్థులను పూర్వ విద్యార్థులు అభినందించారు. జూమ్ యాప్‌లో సంభాషించే క్రమంలో ఐలవరం విద్యార్థులు వినూత్నంగా కనిపించాలనే దృక్పథంతో 2004 - 05 సంవత్సరంలో పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు నల్లూరి శ్రీకాంత్, పాగోలు నాగార్జున, తూశ్నూరి వెంకటేశ్వరరావులు 50 మంది విద్యార్థులకు టీ షర్టులను అందజేశారు. మంగళవారం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు కాటూరి లక్ష్మీనారాయణ, ఆంగ్ల ఉపాధ్యాయుడు పి. హరి కృష్ణలకు అందించారు. ప్రపంచస్థాయి పాఠశాలలో ఒకటిగా ఐలవరం పాఠశాలను నిలబెట్టిన ఉపాధ్యాయుడు హరికృష్ణను పూర్వ విద్యార్థులు సత్కరించి మరింతగా పాఠశాలకు పేరు తీసుకురావాలని పూర్వవిద్యార్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

పుల్వామా అమర జవాన్లకు నివాళి

విశాలాంధ్ర - భట్టిప్రోలు : పుల్వామా దాడిలో అమరులైన భారతీయ జవాన్లకు మండలకేంద్రమైన భట్టిప్రోలులోని తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.రామకోటేశ్వరరావు, శ్రీసత్యరత్న, శ్రీనివాసరావు, కె. కోటేశ్వరమ్మ, మురళీధరరావు, సుబ్బారావు పాల్గొన్నారు.

ఆరోగ్యం కోసం సైకిల్ తొక్కండి

విశాలాంధ్ర - జె.పంగులూరు : ప్రతిరోజు సైకిల్ తొక్కడం వలన అనేక వ్యాధులను దూరం చేయడంతో పాటు, మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉండవచ్చునని పంగులూరు మండల ప్రాథమిక వైద్యశాల వైద్యులు రావి మల్లికార్జున రావు అన్నారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ మేళ సైకిల్ ఫర్ హెల్త్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని 21 గ్రామాల్లో ఉన్న 14 గ్రామ సచివాలయాల దగ్గర మంగళవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా సైకిల్ ర్యాలీని కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జునరావు మాట్లాడుతూ క్యాన్సరు, బిపి, షుగర్, వంటి వ్యాధులను సైకిల్ తొక్కడం వల్ల కంట్రోల్ చేయవచ్చు అని అన్నారు. మనిషి మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉండేందుకు అధిక బరువును తగ్గించుకొని, ఆరోగ్య కరమైన బరువు ఉండటానికి సైకిల్ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. సైకిల్ తొక్కటం వల్ల ఎముకలు దృఢంగా ఉండటంతో పాటు, కండరాలు బలంగా ఉంటాయని, ఒత్తిడి తగ్గించుకోవడానికి కూడా సైక్లింగ్ ఉపయోగ పడుతుందన్నారు.సైకిల్ తొట్టడం వల్ల మంచి నిద్ర పట్టడంతో పాటు, అధికమైన కేలరీలు ఖర్చు అవుతాయని, టీబీ, లెప్రసీ, క్యాన్సర్ పేషెంట్లు కూడా సైకిల్ తొక్కవచ్చని చెప్పారు. మంచి ఆహార పదార్థాలు తీసుకోవడంతో పాటు, ధూమపానం, మద్యానికి దూరంగా ఉండాలన్నారు. రన్నింగ్, వాకింగ్, సైక్లింగ్, యోగ, మెడిటేషన్ చేయటం ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని ఆహార నియమాలు పాటించాలని ఇంటి పరిసరాలు పరిశుభ్రత మనందరి బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివ చెన్నయ్య ,ఆయుర్వేద వైద్యులు కృష్ణకుమార్, సిహెచ్ఓ భారతి, పిహెచ్ఎన్ రాణి కుమారి, హెల్త్ ఎడ్యుకేటర్ అనురాధ, సూపర్వైజర్లు మదార్ష, వెంకాయమ్మ, రమాదేవి, ఫార్మసిస్ట్ పద్మావతి, ఆరోగ్య కార్యకర్తలు రాధా, సతీష్ కుమార్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, టీచర్స్ పాల్గొన్నారు.

అంతర జిల్లాల దొంగలు అరెస్ట్

విశాలాంధ్ర - బాపట్ల : వరుస చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న ముగ్గురు అంతర జిల్లాల దొంగలను చీరాల మెదటి పట్టణ పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ఖమ్మం జిల్లా చిన్నకోరుకొండకు చెందిన ముగ్గురుమల్లి శశి కుమార్,కర్ణకంటి తిరుపతి రావు,ఈర్ల విజయ్‌లు ముగ్గురు స్నేహితులు విలాసవంతమైన జీవితానికి చెడు వ్యసనాలకు అలవాటు పడి చీరాల, నెల్లూరు, కావలి, గుంటూరు పట్టణాలలోని మహిళలను బైక్‌పై వెంబడిస్తూ మహిళల మెడలోని బంగారు గొలుసులను చోరికి చేస్తున్నారన్నారు. చీరాల పోలీసులు ప్రత్యేక బృందంగా ఏర్పడి చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ముద్దాయిల ఆచూకీ కోసం గాలిస్తూ ఉండగా మంగళవారం మధ్యాహ్నం చీరాల పట్టణ శివారులలో ముగ్గురుని అరెస్టు చేసి విచారించగా వద్ద నుండి సుమారు రూ. 4.లక్షల విలువగల 91 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు బెదిరించడానికి వారు ఉపయోగించే ఒక కత్తిని, సుజికీ బైకును స్వాధీనం చేసుకుని కోర్టుకు హాజరుపరిచినట్లు తెలిపారు. తక్కువ సమయంలో చైన్ స్నాచర్లను పట్టుకున్న పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో చీరాల డీఎస్పీ శ్రీకాంత్, సీఐ మల్లిఖార్జునరావు ఉన్నారు.

నిమిషాల వ్యవధిలోనే బంగారు అభరణాల రకవరీ

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరులో పోగొట్టుకున్న అభరణాలను నిమిషాల వ్యవధిలో బాధిత మహిళకు అందించిన సంఘటన సోమవారం జరిగింది. ఎస్సై ఎన్ చెంచుప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం పర్చూరు గ్రామానికి చెందిన బట్టల వ్యాపారి బుర్ర మహాలక్ష్మి ఔషదాల కొనుగోలు కొరకు మందుల దుకాణానికి వెళ్ళింది. నగదు, బంగారు అభరణాలు ఉన్న పర్సును అక్కడే వదిలి ఇంటికి వెళ్ళింది. పర్సు కనిపించకపోవటంతో మందుల దుకాణం వద్ద వెదకగా... కనిపించలేదు. వెంటనే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వెంటనే స్పందించిన ఎస్సై చెంచుప్రసాద్ ఏఎస్సై కోటేశ్వరరావు, సిబ్బంది బాలశంకరరావు ద్వారా సీసీ పుటేజిని నిశితంగా పరిశీలించారు. దానిలో వృద్ధుడు పర్సును తీసుకొన్నట్లు గుర్తించి, విచారించగా ఉప్పుటూరు గ్రామానికి చెందిన షేక్ మౌలాలిగా నిర్ధారించిన పోలీసులు అతని వద్ద నుండి నాలుగు బంగారు గాజులు, గొలుసు, నల్ల పూసల గొలుసు, ఉంగరము కలిపి మొత్తం రూ.4 లక్షల విలువ చేసే 13 సవర్ల అభరణాలు, రూ.13,200 స్వాధీన పరుచుకొని 20 నిమిషాలలోనే తిరిగి బాధిత మహిళకు అందించారు. మహాలక్ష్మి పోలీసులకు ధన్యవాదములు తెలిపారు. నిమిషాల వ్యవధిలో బాధితురాలికి అభరణాలు అందించి నందుకు ఎస్పీ వకుల్ జిందాల్ పోలీసులను ప్రత్యేకంగా అభి నందించారు. ఒక సీసీ కెమెరా 10 మంది పోలీసులతో సమానమని, ఆయా ప్రాంతాలలో భద్రత ఉంటుందని ఎస్పీ తెలిపారని ఎస్సై చెంచుప్రసాద్ తెలిపారు.